

ప్రజల పక్షాన 'నవతెలంగాణ ': ఎమ్మెల్యే

మహమ్మదాబాద్/గండీడ్ : బడుగు బలహీన వర్గాల కార్మికుల పక్షాన నిలిచేది నవ తెలంగాణ దినపత్రిక అని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. గురువారం ఉమ్మడి గండీడ్ మండలం పరిధిలోని నంచర్ల గేట్ లో నవతెలంగాణ 2023 నూతన సంవత్సర క్యాలెండర్ పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజలకొరకు, కార్మికుల కొరకు నిరంతరం పోరాటం చేసే పత్రిక నవతెలంగాణ పత్రిక అని సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, మండల టిఆర్ఎస్ యువ నాయకుడు సుంకిరెడ్డి సాయి వరుణ్ రెడ్డి, సర్పంచుల సంఘం ఫోరం అధ్యక్షులు గోపాల్ సర్పంచులు రఘు యాదవ్,కిరణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్సి డైరెక్టర్ రవీందర్ రెడ్డి,జె నాగరాజు,తిరుమల్ రెడ్డి,చిన్నారెడ్డి, కోట్ల రాములు, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 శుక్రవారం 6 జనవరి 2023



చట్టాల రద్దు తో రవాణా రంగాన్ని ఉరితీస్తారా..?

- కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- ఆర్టీసీ కార్మిక శక్తిని తక్కువ అంచనా వేయొద్దు
- తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వీరయ్య

నవతెలంగాణ- వనపర్తి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఉన్న హక్కులను చట్టా లను కాలరాస్తూ నూతనంగా తీసుకొచ్చి రవాణా రంగ చట్టాన్ని అమలు చేయడం ద్వారా రవాణా రంగాన్ని ఉరి తీస్తారా అని ఇప్పుడు తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగ కార్మికుల ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షయాత్రకు వనపర్తి లో ఘనంగా స్వాగతం పలికారు.వనపర్తి అంబేద్కర్ చౌక్ నుండి రాజీవ్ చౌక్ మీదుగా ఆర్టీసీ డిపో వరకు ఆటో డ్రైవర్లు ఆటోలతో ,కారు, టాక్సీ డ్రైవర్లు వారి వాహనాలతో సైకిల్ మోటార్ల తో స్వాగతం పలుకుతూ డిపో వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ పబ్లిక్కు అండ్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య పూలమాలవేసి ప్రారంభించారు. డిపో దగ్గర సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ





సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వీరయ్య, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జయలక్ష్మి ప్రసంగిస్తూ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీని పరిరక్షించాలని, ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులకు రెండు పేస్కిల్స్, డిఏలు బకాయి చెల్లించాలన్నారు. ఆర్టీసీ కార్మికులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఆటో, ట్యాక్సీ, కారు, లారీ డీసీఎం తదితర ప్రధానంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వారికి ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోటార్ వాహన చట్టం 2019ని వెంటనే సవరించాలని, కేరళ తరహా యాపును దేశవ్యాప్తంగా అమలు చేయాలని, ప్రవేటు అగ్రికెటర్ సంస్థల దోపిడి నుండి కేరళ రాష్ట్ర ప్రజలను కాపాడటం కోసం రాష్ట్ర ప్రభుత్వం సవారీ అని యాప్ను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆ విధంగా యాప్ ప్రారంభించి తెలంగాణ రవాణా రంగ కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్, ప్రైవేటు రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే .రమేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఉష న్న, జిల్లా కార్యదర్శి ఎస్. రాము ,ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వనపర్తి డిపో అధ్యక్షులు జేవి స్వామి, డిపో కార్యదర్శి ఏ. కృష్ణ ,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మదన్, గోపాలకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : రాష్ట్రంలో రవాణా రంగ కార్మికుల కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరయ్య అన్నారు. పబ్లిక్ ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మికుల సంఘర్షణ యాత్ర గురువారం కల్వకుర్తి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వీరయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బస్టాండ్ సమీపంలో జరిగిన సమావేశంలో కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. రవాణారంగ కార్మికులకు నష్టదాయకంగా మారిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని ప్రభుత్వం సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ సంస్థను పరిరక్షించి ఆర్టీసీ కార్మిక ఉద్యమాలపై కాంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, రాష్ట్ర సహాయ కార్యదర్శి రమేష్, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్షపతి గౌడ్, ఆటో యూనియన్ నాయకులు మహేష్ గౌడ్ జంగయ్య లారీ అసోసియేషన్ అధ్యక్షులు నయీమ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, పరిపూర్ణం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : సంక్షేమ బోర్డు సాధనకై/ఆర్టీసీ పరిరక్షణకై, జీపు యాత్ర సభను బస్టాండ్ దగ్గర, యూనియన్ జిల్లా కార్యదర్శి సూర్యవంశం అధ్యక్షతన, నిర్వహించారు. యాత్ర ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి పి శ్రీకాంత్ మాట్లాడుతూ జనవరి 3న ఖమ్మంలో ప్రారంభమై జనవరి 11న సంగారెడ్డిలో యాత్ర ముగింపు ఉంటుందన్నారు.రావాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరిరక్షించాలి. మోటార్ వాహన చట్టం 2019లో సవరణలు చేయాలి, కేరళ రాష్ట్రంలోనిలిసవారిలియాప్ తరహా యాపు ను దేశవ్యాప్తంగా తీసుకురావాలని. పెట్రోల్. డీజిల్. గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఐక్య ఉద్యమం నిర్వహిస్తామన్నారు. ఈ యాత్రలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు. ఎస్ వీరయ్య. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు.జయలక్ష్మి సిఐటియూ జిల్లా అధ్యక్షులుమండ్ల రాజు, డ్రైవర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి ఉషన్న.జిల్లా నాయకులు శాంతయ్య చంద్రయ్య, కర్ణాకర్, రాఘవేందర్, రాములు. బక్కన్న. హరి శంకర్. వివిధ గ్రామాల డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ రోడ్డు పనులు ప్రారంభం

నవ తెలంగాణ- జడ్చర్ల

పట్టణంలోని 9వ వార్డులో మున్సిపల్ చైర్పర్సన్ దొరిపల్లి లక్ష్మిరవిందర్,స్థానిక కౌన్సిలర్ చైతన్య చౌహన్ లు గురువారం సిసి రోడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇటీవల మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీటి నల్లలు ఏర్పాటు చేయడమైనదన్నారు. నల్లాల ఏర్పాటు సమయంలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటిని తిరిగి నిర్మించేందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాల్ పరిది 09 వ వార్డు రోడ్ నం.05 లో మిషన్ భగీరథ వారు వేస్తున సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ పాలాది సారిక రాంమోహన్ , కౌన్సిలర్ లు శశి కిరణ్ ,కుమ్మరి రాజు ,బిఆరెస్ సీనియర్ నాయకులు దోరేపల్లి రవీందర్ , పాలాది రాంమోహన్ ,కృష్ణా రెడ్డి ,బాబా ,గిరి యాదవ్ ,కాశీ గారు, కమిటీ సభ్యులు,మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు

తెలంగాణ తోనే పల్లెలకు మహర్దశ

- జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య

నవ తెలంగాణ- జడ్చర్ల

తెలంగాణ ప్రభుత్వం తోనే రాష్ట్రంలో పల్లెలలకు మహర్దశ వచ్చిందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య అన్నారు. గురువారం మండలంలోని కోడ్గ్ ల్ గ్రామంలో పంచాయతి నిధులతో అండర్ డ్రైన్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలో 200000/-రెండు లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభిస్తున్నామని, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాపంచాయతీలలో అన్ని రకాలుగా అభివృద్ధి చెందడం జరిగింది అన్నారు. పాటు గ్రామంలో స్మశానవాటికలు.నర్సరీలు,పల్లెపకృతివనాలు,తడిచేత,పొడి చేతకు సిక్రీగేషన్ షెడ్,సిసి రోడ్లు, అండర్ డ్రైన్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మమత నవీన్ రెడ్డి, మూఢ డైరక్టర్ ఇంతియాజ్ ఖాన్, ఉపసర్పంచ్ ,రామచంద్రయ్య , మాజీ మార్కెట్ డైరక్టర్ ఆంజనేయులు,రైతు బంధు అధ్యక్షులు నర్సింలుగౌడ్.సర్పంచ్ మోహన్ నాయక్,బండ వెంకటయ్య,నాగరాజు గౌడ్,సురేందర్ రెడ్డి. నయుమ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం

నవతెలంగాణ- బాలానగర్.

బాలనగర్ మండల పరిధిలోని పెద్ద రేవెల్లి గుట్టపైన వెలసిన శ్రీ రంగనాథ స్వామి కళ్యాణోత్సవం గురువారం అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. తండోపతండాలుగా జనాలు కళ్యాణ్ ఉత్సవానికి పాల్గొన్నారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎం చంద్రశేఖర్. జడ్చర్ల బాద్మీ శివకుమార్ .బాలానగర్ ఎంపీపీ కమల. జడ్పీటిసి జరుకుల కళ్యాణి. జిసిసి చైర్మన్ వాల్యా నాయక్. గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్. పలువురు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు . అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆరోగ్య సూత్రాలపై అవగాహన

మిడ్జిల్ : వ్యక్తిగత పరిశుభ్రత తోనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారు స్టాఫ్ నర్స్ శోభ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని పౌష్టిక ఆహారం తీసుకుంటే విద్యతో పటు ఆటలలో రాణిస్తారని స్టాఫ్ నర్స్ శోభారాణి విద్యార్థులకు సూచించారు. గురువారం రాత్రి మండలంలోని వాడియాల గ్రామ చర్చిలో విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాలలో రాణిస్తారని ప్రతి విద్యార్థి కూడా ఆరోగ్య సూత్రాలను పాటించాలని తెలిపారు. పాస్టర్, కే .జాను మాట్లాడుతూ, ఎన్ని డబ్బులు ఉన్నా కూడా ఆరోగ్యంగా లేకుంటే వ్యర్థమవుతుందని ఆరోగ్యమే మహాభాగ్యమని అందరు కూడా ఆరోగ్యంగా ఉండాలని సంఘ సభ్యులకు సూచించారు. ప్రతిరోజు ఉదయానే ప్రతి విద్యార్థి తనకు నచ్చిన క్రీడారంగాన్ని ఎంచుకొని వాయమం చెయ్యాలని విద్యార్థులకు సూచించారు కాల అనుగుణంగా విద్యార్థులు కష్టపడి చదువుకొని భవిష్యత్తులో స్థిరపడాలని విద్యార్థి దశ మరువలేనిదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పరిమళ రాజు, శ్యాంసుందర్, సంఘ పెద్దలు రమేష్, రవి, రవీందర్ ఆర్య నాయక్, స్వర్ణ, కృప, శివమ్మ,సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణోత్సవం కమణీయం

మిడ్జిల్ : మండలంలోని వెలుగొమ్ముల బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా తో పాటు నల్లగొండ కర్ణాటక మహారాష్ట్ర నుంచి ప్రజలు హాజరై స్వామివారి కల్యాణోత్సవాల పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకే పూర్ణ ఆహుతి కళ్యాణ సుతపాటు తీర్థ ప్రసాద వితరణలో భాగంగా అన్నదాన కార్యక్రమం స్వామివారిని ఊరేగింపు తో పాటు పల్లకి సేవ హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాంతమ్మ బాలస్వామి ,పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,దేవాలయ కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి, స్థానిక సర్పంచి అంజమ్మ, గ్రామ పెద్దలు బాల్ రెడ్డి, మన్యం, మహేష్ సత్యనారాయణ గౌడ్, సాయిలు, గడ్డం కృష్ణయ్య, ప్రేమ్ కుమార్, కృష్ణయ్య, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిలో తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

రాజాపూర్ : రాజాపూర్ మండలంలో కుచేర్కల్ గ్రామంలో చాకలి పుష్పమ్మ (50) ఆకస్మాతుగా మరణించారు. మృతికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సంతాపం తెలిపిన అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ సుధారాణి ఆనంద్ గౌడ్, డైరెక్టర్‌బోయ శ్రీశైలం, రాజు, శివలింగం, మల్లేష్, జయమ్మ,.నర్సమ్మ, పార్టీ సీనియర్ నాయకులు, మాధవరెడ్డి,వేణు గౌడ్, వస్పుల కృష్ణయ్య, పాండురయ్య,కృష్ణయ్య పాల్గొన్నారు.

జీపీభవనం ప్రారంభమెప్పుడో ?



నవ తెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో గత పది సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న జీబీ భవనం నిర్మాణమై ప్రారంభో త్సవానికి సిద్ధంగా ఉంది నిధులు లేక నిలిచిపోయిన ఈ పంచాయతీ గ్రామ సర్పంచ్ రమేష్ తెలిపారు. కేవలం ఎమ్మెల్యే రాక కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు..

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కుచ్చర్కల్ గ్రామనికి చెందిన సాకలి పుష్పమ్మ(52) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ యువనేత దొండ్లపల్లి ఎంపిటిసి చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలిపిన వెంటనే వారి మృతి పట్ల పగడా సంతాపం ప్రకటించి అంత్యక్రియల ఖర్చులకు బాధిత కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సాయాన్ని యువసేన సభ్యులు ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గిరి, కరుణాకర్ గౌడ్, నర్సింలు, కుమార్ మల్లేష్, బ్యాగరీ వెంకటయ్య, మంగలి నర్సింలు, చెన్నయ్య, రాజేష్ గౌడ్, చెక్కల రవి, మంగలి గోపాల్, రజినీకాంత్, విరాట్ బాల్, ఇలియాజ్, మంగలి శ్రీకాంత్, నాయకులు, యువసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

' యాదవులకు ఎల్లప్పుడు అండగా ఉంటాం '

నవతెలంగాణ-ఉప్పునుంతల

యాదవ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉంటామని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఇడమోని మల్లేష్ యాదవ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కుందేళ్ల శంకర్ యాదవ్ లు అన్నారు.ఉప్పునుంతల మండలంలోని జప్తి సదగోడు గ్రామానికి చెందిన కొట్టం మహేష్ అనే యువకుడు గత నెల 13న అకాల మరణం చెందాడు. ఆ కుటుంబాన్నీ గురువారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి యాదవ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు భరోసా కల్పించారు. రాజకీయానికి, కుల మతాలకు అతీతంగా గ్రామానికి చెందిన ప్రజలు మరియు ఇతర గ్రామాలకు చెందిన యాదవ సంఘము సభ్యుల తరపున కూడా జిల్లా వ్యాప్తంగా కూడా తనకున్న ఇద్దరు చిన్నపిల్లల భవిష్యత్ దృష్ట్యా 1 లక్ష 88 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రతి యాదవ సోదరులు ఐక్యమత్యంతో కలిసిమెలిసి ఆపదలో ఉన్న వారిని మానవత్వంతో ఇలానే ఆదుకునే విధంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. కార్పొరేషన్ సాధన లక్ష్యంగా ముందుకు సాగి కార్పొరేషన్ సాధించి ఇలాంటి వారికి మొదటి ప్రాధాన్యత కల్పించి వారికి అండగా ఉంటామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వారి వెంట యాదవ హక్కుల పోరాట సమితి ఉప్పునుంతల మండల అధ్యక్షులు దుద్దు శ్రీను యాదవ్,నియోజకవర్గ అధ్యక్షులు జక్కుల లింగమయ్య, గౌరవఅధ్యక్షులు బొడ్డ శేఖర్ యాదవ్,జప్తి సదగోడు గ్రామ అధ్యక్షులు కొట్టం శేఖర్ యాదవ్,గ్రామస్తులు కొట్టం ఆంజనేయులు, కొట్టం దేవేందర్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

11లోగా తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల స్థలాలు అప్పగించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు

మహబూబ్ నగర్ : ఈనెల 11 తేదీలోపు అన్ని మండలాలలో రెవెన్యూ అధికారులు క్రీడా ప్రాంగణాల స్థలాలను గ్రామపంచాయతీలకు అప్పజెప్పాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. గురువారం ఆయన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, తుది ఓటరు జాబితా ప్రచురణ తదితర అంశాల పై తహసిల్దారులు, డిప్యూటీ తహసిల్దారులు ,ఆర్ ఐ లు, విభాగాల అధిపతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 11 లోపు అన్ని మండలాలలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు ఎట్టి పరిస్థితులలో స్థలాలను అప్పగించాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు . టి కె పి లకు ఎక్కడైనా అటవీ భూములను గుర్తించినచోట తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు వినియోగించుకునే విషయమై తక్షణమే అటవీశాఖ పిసిసిఎఫ్ కు లేఖ రాయాలని ఆయన సూచించారు. క్రీడా ప్రాంగణాలకు స్థలాలను ఇచ్చే విషయంలో భూమి కొలతల శాఖ ఏ డి, డిఐఓ లు తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్లాలని,ఆదేశించారు. ముందుగా ప్రతి గ్రామపంచాయతీలో ఒక క్రీడా ప్రాంగణం ఉండేలా స్థలాలను ఇవ్వాలని, మొత్తం 441 టికెపి లకు స్థలాలను ఈ నెల 11 లోపు అప్పగించాలని ఆదేశించారు. బృహత్ పల్లె ప్రకృతి వనాల పై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ మండలానికి 2 బృహత్ పల్లే ప్రకృతి వనాలకు కనీసం 10 ఎకరాలకు తగ్గకుండా స్థలాలను గుర్తించాలని ఆదేశించారు ఈ నెల 9న కంటి వెలుగు కార్యక్రమం పై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో సమీక్ష నిర్వహిస్తున్నందున తహసిల్దారులు, ఎంపీడీవోలు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఆధనపు కలెక్టర్ కె. సీతారామారావు, తహసిల్దార్లు ,డిప్యూటీ తహసిల్దార్లు ,ఆర్ ఐ లు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

' మతోన్మాదులను కఠినంగా శిక్షించాలి '

మహబూబ్ నగర్ : నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్ ను కులం పేరుతో దూషించి బలవంతంగా గుడికి తీసుకెళ్లి బొట్టు పెట్టించి అవమానించిన మతోన్మాద బీజేపీ వి హెచ్ పి దుండగులను కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్)జిల్లా కమిటీ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు ఈ మేరకు కేవిపిఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు కావలి పరశురాం, మీసాల కురుమయ్య గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఎస్సి గొర్రె ను గుడి దగ్గర బలిచ్చిన చందంగా బలవంతంగా మెడలు పట్టి లాక్కెళ్లి జై శ్రీరాం అనాలని, బొట్టు పెట్టుకోవాలని వత్తిడి చేయడమే తీవ్రమైన పరుష పదజాలంతో దూషించారని విమర్శించారు. ఒక సైన్స్ టీచర్ మూఢత్వాలు ఎందుకు బోధిస్తాడానిప్రశ్నించారు? సైన్స్ మాత్రమే బోధిస్తాడని చెప్పారు సైన్స్ బోధించడం నేరం కాదన్నారు .ఓ టీచర్ నాస్తికుడిగా ఎందుకు ఉండకూడదా?అని ప్రశ్నించారు ఆశ్చర్యదేవోభవ అని గౌరవించుకోవలసిన మన దేశంలో మతోన్మాదులు రౌడీయిజం చేసి ఎస్సి టీచర్ భయభ్రాంతులకు గురిచేశారని ఈ ఘటనలో పాల్గొన్న మతోన్మాదులను కఠినంగా శిక్షించాలని కేవిపిఎస్ డిమాండ్ చేసింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు.

పేదలపై భారాలు మోపుతున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలపై అనేక రకా లుగా ఆర్థిక భారాలు మోపుతున్నాయని సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు కే గోపాల్ అన్నారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాల యంలో సీపీఐ(ఎం) పార్టీ సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులను పురస్కరి ంచుకొని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ప్రసంగించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పేదలపై అనేక రకాలుగా భారాలు మోపుతున్నదన్నారు కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ధనికులు మరింత ధనవంతులు అవుతున్నారని.పేదలు మరింత దుర్భర జీవితాన్ని గడుపు తున్నారని అన్నారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వము అధికారంలోకి రాక ముందు ప్రజలకు అనేక రకాల హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన



బిఎస్ఎన్ఎల్ పోస్టల్ విద్యుత్తు రక్షణ ఇన్సూరెన్స్ రైల్వేలు వంటి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే సంస్థలను కారు చౌకగా పెట్టుబడిదారులకు అమ్మేస్తుందని అన్నారు బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అంబానీ ఆదానీలకు సంపద కూడా పెడుతున్నారని ఆరోపించారు. పేదలకు మాత్రము నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయి రోజు రోజుకు దినదినఖండంగా మారిందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వము నీళ్ల నిధులు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చి పేద ప్రజలకు ఒరగపెట్టిందేమీ లేదని అన్నారు బంగారు తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రాష్ట్ర మరింత అప్పుల్లోకి కూరుకపోతున్న మొద్దు నిద్రలో ప్రభుత్వం ఉందని అన్నారు ప్రభుత్వం ఎంతో ప్రతి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెండు పడక గదుల ఇండ్లు కట్టించి పేదలకు పంచుతామని చెప్పి నేటికీ అర్హులకు రెండు పడక గదులు చాలామందికి అందలేదని అన్నారు కావున ప్రభుత్వము నిరుపేదలైన ఇల్లు లేని వారికి వెంటనే రెండు పడకల గదుల ఇల్లు ఇవ్వాలని అన్నారు అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూములు అందే వరకు మరో పోరాటానికి సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సిద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ టౌన్ కార్యదర్శి బొల్లె చంద్రకాంత్ ,పద్మ, అనురాధ గాలన్న, విష్ణు, జహంగీర్ ,అబ్దుల్ ఖాదర్ ,శ్రీను, గౌసియా బేగం, నాగమణి, కృష్ణ మాణిక్ రావు తదితరులు పాల్గొన్నారు.

'రవాణా రంగ కార్మికుల సంఘర్షయాత్ర ను జయప్రదం చేయండి '

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సిఐటియు చేపట్టిన రవాణా రంగ కార్మికుల సంఘ యాత్రను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి కోరారు. గురువారం భూత్పూర్ మండల కేంద్రంలో రవాణా రంగ కార్మికులు ఆటో డ్రైవర్ల సమావేశ అనంతరం గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి లు మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరిరక్షించాలని, మోటార్ వాహన చట్టం 2019లో సవరణలు చేయాలని ,కేరళ రాష్ట్రంలో మాదిరిగా సవారి యాప్ తరహా యాప్ను దేశవ్యాప్తంగా తీసుకురావాలని. ఆర్టీసీ కార్మికుల పై ఆంక్షలు ఎత్తివేయాలన్నారు.పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని, పెంచిన ఓవర్ లోడ్ ఫైన్లు తగ్గించాలని. హైవేలపై స్పీడ్ బ్రేకర్లు ఎత్తులు తగ్గించాలని. కార్మికుల కోసం అడ్డాలు ,పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని. ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు చేయాలని .అర్హులైన రవాణా రంగ కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని. ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రవాణా రంగ



కార్మికుల సంఘర్షణయాత్ర శుక్రవారం రోజు అడ్డాకుల, మూసాపేట్, భూత్పూర్, మహబూబ్నగర్, హన్వాడ ,మహమ్మదాబాద్ ,నంచర్ల మీదుగా వికారాబాద్ జిల్లాలోకి వెళ్తుందని ఈ యాత్రను జయప్రదం చేయాలని రవాణా రంగ కార్మికులకు వారు పిలుపు నిచ్చారు. ఇందులో మునయ్య, శ్రీనివాసులు, యాదయ్య, సురేష్ ,బసవరాజు, నరసింహులు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగం పై అన్చిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్య తీసుకోవాలి..

నవతెలంగాణ -పెబ్బేరు

రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురువారం పెబ్బేరు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సుభాష్ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అతనిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు



క్రీడా ప్రాంగణాల్లో పనులు పూర్తి చేయండి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

వనపర్తి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణకు క్రీడా ప్రాంగణాల పనులను జాప్యం లేకుండా వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం ఐడిఓసి. సమావేశ మందిరంలో క్రీడా ప్రాంగణాలపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణకు క్రీడా ప్రాంగణాలలో వెనకబడిన మండలాలు వనపర్తి, పానగల్, ఘనపూర్ మండలాల అధికారులు వారం రోజుల లోపు గ్రామపంచాయతీలకు,



ఆవాసాలలో (319) తెలంగాణకు క్రీడా ప్రాంగణాలను నిర్మించాలని ఆమె ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో సర్పంచులు, అధికారుల సమన్వయంతో పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పద్మావతి, జడ్పీ సీఈవో వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ నరసింహులు. అదనపు డి ఆర్ డి ఓ కృష్ణయ్య డి ఎల్ పి ఓ. ఏపీ డి. వనపర్తి, పానగల్, ఘనపూర్ మండలాల ఎంపీ డీవోలు, ఏపీవోలు. ఉద్యాన శాఖ అధికారులు. ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ- కొత్తకోట

నూతన సంవత్సర సందర్భంగా జాగృతి జిల్లా నాయకులు దాసరి విజయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ వామాన్ గౌడ్, ఉమ్మడి జిల్లాలో అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, జిల్లా విద్యార్థి విభాగం శ్రీను జి, భాను, ప్రసాద్, ధనుంజయ్ సాగర్ ,భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

యువతను క్రీడారంగం ద్వారా ప్రోత్సహించాలి:ఎస్సై

నవతెలంగాణ- శ్రీ రంగాపూర్

మండల కేంద్రంలో జనవరి 12 వ తేదీన నేషనల్ యూత్ డేపురస్కరించుకొని ఎస్ఐ టి మల్లేష్ ఆధ్వర్యంలోలెవల్ వాలీబాల్ టోర్నమెంట్ (ఆదివారం) (జనవరి 8న) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతను క్రీడల ద్వారా మునుముందు రాణించడం కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమాలు ఎంతో యువతకు తోడ్పడతాయనీ కావున మండల కేంద్రంలోని మండల పరిధిలో నాగసనపల్లి, జానంపేట, వెంకటాపూర్, షేర్ పల్లి, తాటిపాముల, కంబలాపూర్, నగరాల, శ్రీరంగాపూర్, గ్రామాలలో ఉన్న యువకులు ఇంట్రెస్టఉన్న టీమ్ లు తమ యొక్క పేర్లు నమోదుచేసుకోగలరని తెలిపారు. అదేవిధంగా ఇట్టి వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన యువకులకు మొదటి బహుమతి, రెండవ బహుమతి బహూకరించారు.పోలీస్ విష్ణు కాంటాక్ట్ నెంబర్6300150515, ఎస్ఐ మల్లేష్ 9440796883 ఇట్టి నెంబర్లకు తెలియజేయాలని ఎస్ఐ టీ మల్లేష్ తెలిపారు.

కేసీఆర్ కిట్టు పంపిణీ

నవ తెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించి మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయి పట్టణానికి చెందిన గర్భిణీ స్త్రీలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ డెలివరీ అయినందున వారిని పలకరించి, ఆరోగ్య క్షేమాలు చూసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే వారికి కేసీఆర్ కిట్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, స్టాఫ్ నర్స్ ఊర్మిళ, ఏఎన్ఎం వెంకటమ్మ, ఆశా కార్యకర్త జ్యోతి, టీజెన్సీ వర్కర్ గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాత నేరస్తుల కోసం అన్వేషణ

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో స్థానిక ఎస్సై ఆధ్వర్యంలో వివిధ ప్రజలకు వేలిముద్రల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై పి. మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. నిందితులను గుర్తించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బాలరాజు ,కృష్ణారావు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో మూడు బర్రె దూడలు మృతి

నవతెలంగాణ- పాన్‌గల్

కుక్క దాడిలో మూడు బర్రెల దూడలు మృతి చెందిన సంఘటన పాన్గల్ మండలం బండి పల్లి గ్రామాల్లో సంఘటన చోటు చేసుకున్నది. పానగల్ మండలం బండేపల్లి గ్రామంలో గురువారం ఈ సంఘటన జరిగింది. ఆ గ్రామానికి చెందిన రైతు మదిలేటి ఇంటిదగ్గర కుక్కల దాడిలో మూడు బర్రె దూడలు మృతి చెందినట్లు బాదులు వివరించారు. సుమారు 30 వేలు నష్టం జరిగినట్లు రైతు మొదటి వివరించారు బాధితులు కుటుంబాలు ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ రాజేశ్వరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

నేడు ఆత్మకూర్ కు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని నాలుగో వార్డులో గల నూతన బస్తీ దవ ఖానాను ప్రారంభించడానికి ఎమ్మెల్యే వస్తున్నట్లు మండల భారత్ రాష్ట్ర సమితి అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారని ఎమ్మెల్యేతో వనపర్తి జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష కూడా హాజరుకానున్నారని పేర్కొన్నారు. కావున కార్యక్రమానికి ఆత్మకూరు మున్సిపాలిటీ మండల ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు హాజరుకావాలని పేర్కొన్నారు.

క్రీడా రాష్ట్ర చైర్మన్ కు ఘన సన్మానం

నవ తెలంగాణ- కొత్తకోట

హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో తెలంగాణ క్రీడా ప్రధికార సంస్థ చైర్మన్ గా డా ఆంజనేయ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, గిడ్డంగుల చైర్మన్ సాయి చంద్ లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మదనాపురం వడ్డే రాములు, ఉద్యమ నాయకులు శ్రీనుజి, సత్యం యాదవ్ అలాగే నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్కీం వర్కర్ల సమస్యలపై నిరసనలు

నవతెలంగాణ -మహబూబ్ నగర్

స్కీం వర్కర్లను సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం మండల కార్యాలయాల ముందు మహబూబ్నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి ఇంటి ముందు నిరసన తెలుపుతున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛంద సంస్థలకు, ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని ,స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని ,పిఎఫ్ ఈఎస్ఐ తో పాటు గ్రాటిటీ పెన్షన్స్ సౌకర్యాలు కల్పించాలని. స్కీములకు అధిక బడ్జెట్ కేటాయించాలని . 26000 కనీస వేతనం అమలుపరచాలని, స్కీములను క్రమంగా ఎత్తివేలని ఆలోచన విరమించాలని. స్కీముల్లో పనిచేసే అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనము కార్మికులు వివోఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు సాక్షర భారతి సిబ్బంది తదితర 76 స్కీములను క్రమంగా స్వాచ్ఛంధ సంస్థలకు అప్పగించడానికి ప్రైవేటీకరించడానికి ప్లానింగ్ కమిషన్ ఎత్తివేసి నీతి ఆయోగి తెచ్చి స్కీములన్నింటినీ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎత్తివేసే ఆలోచన ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ జనవరి 6వ తేదీన అన్ని మండల కేంద్రాల్లోనూ ,నవాపెట్ మండలము గురుకుంట గ్రామంలోని ఎంపీ నివాసం దగ్గర నిరసనలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో స్కిమ్ వర్కర్లంతా భారీ సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

కేజీ వీల్స్ తో ట్రాక్టర్లు రోడ్డుపైకి వస్తే కఠిన చర్యలు తప్పవు

నసవతెలంగాణ- వనపర్తి రూరల్

వరి పంట సాగు కోసం ట్రాక్టర్ యజమానులు రైతులు కేజీ వీల్స్ తో ట్రాక్టర్లు బిటిసి రోడ్లపైకి వస్తే కఠినమైన చర్యలు తప్పవని వనపర్తి జిల్లా ఎస్పీ కే అపూర్వరావు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగని సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేశారని కొందరు ట్రాక్టర్ యజమానులు పొలంలో పనులు చేయడానికి కేజీ వీల్స్ తొ రోడ్లపై ఉపయోగిస్తున్నారని ఈ విధంగా రోడ్లపైకి రావడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని కాబట్టి ట్రాక్టర్ యజమానులు



రైతులు తమ ట్రాక్టర్ ట్రా లీలో కేజీవిల్స్ ను వ్యవసాయ పొలాల దగ్గరకు నేరుగా తీసుకెళ్లి పంట పొలాల దగ్గర బిగించుకొని తమ పనులు పూర్తి చేసుకుని తిరిగి ట్రాలీలో తమ ఇళ్ల వద్దకు తీసుకుపోవాలని ఆమె తెలిపారు కేజీ వీల్స్ ఇతర ఇనుపరాడ్లతో కూడిన పనిముట్లతో కూడిన ట్రాక్టర్లు రోడ్డుపైకి రావడంతో ప్రధాన రహదారులు గ్రామీణ ప్రాంతాలలోని రోడ్లు దుర్భరంగా తయారై తున్నాయని దీని ద్వారా తమకు తెలియకుండానే రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని దీనిని గ్రహించుకొని రైతులు ట్రాక్టర్ యజమానులు కేజీ వీల్స్ ట్రాక్టర్లు రోడ్లపైకి రాకుండా సహకరించాలని ఆమె కోరారు.

పట్టాభూములో కీడ ప్రాంగణం ఏర్పాటు చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు

పాన్‌గల్ : పాన్గల్ మండలం పరిధిలోని తెల్ల రాళ్లపల్లి గ్రామంలో క్రీడా ప్రాంగణం సొంతం పట్టా భూమిలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారని ఆ గ్రామానికి చెందిన బాధ్యులు శ్రీనివాస్ చారి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో తెలిపారు. వివరాలు 576 సర్వే నెంబర్లు ఎనిమిది కుంటలు ఇండ్ల కోసం స్థలం ఉంది తాత ముత్తాత కాలం నుండి ఇండ్ల స్థలాల కోసం 8 కుంటల భూమి ఉంది దానికి సంబంధించిన పట్టా పాస్ బుక్ మరియు డాక్యుమెంట్ ఉంది అన్ని ఆధారాలు



అధికారులకు చూపిన వినకుండా పోలీసులకు అండదండతో అధికార బలాన్ని చూయించి సర్పంచ్ భర్త, ఉప సర్పంచ్ బాలస్వామి తోపాటు అధికారులు తమకున్న ఎనిమిదికుంటల భూమిని కబ్జా చేసి ఆ స్థలంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారని బాధితులు వివరించారు నాకున్న అన్ని డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ పక్కనపెట్టి పట్టా భూమిలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారని వారు ఫిర్యాదు చేశారు 8 గుంటల భూమి తప్ప వేరే ఆధారాలు లేదని బాధితులు వివరించారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏర్పాటుచేసిన క్రీడా ప్రమాణాన్ని నా భూమి నుండి తొలగించి చేయాలని వారు పేర్కొన్నారు న్యాయం జరగకపోతే ఆత్మహత్య తప్పదని వారు వివరించారు.

ఆంగ్ల పదజాల పరీక్షలో రాష్ట్ర స్థాయికి అమరచింత విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ- అమరచింత

ఆంగ్లపదజాల పరీక్షల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన అమరచింత విద్యార్థులు అని ప్రధానోపాధ్యాయులు బలరాముడు తెలిపారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో దాచేపల్లి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జిల్లాస్థాయి ఆంగ్ల పదజాల పరీక్షల్లో పోటీల్లో పరీక్షల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి కి ఎంపికైన పదో తరగతి చదువుతున్న ఎస్ స్నేహ, 9వ తరగతి చదువుతున్న వి స్నేహ ఇద్దరు కూడా రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల ఇద్దరినీ కూడా ఆయన అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తూ వారిని ఆయన అభినందించారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు

వీపనగండ్ల : మామిడి తోటల రైతులు సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు పొందవచ్చునని జిల్లా ఉద్యాన శాఖ అధికారి డాక్టర్ సురేష్, ఎంపీపీ కమలేశ్వరరావు అన్నారు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో పానుగల్, చిన్నంబాయి, వీపనగండ్ల మండలాల మామిడి తోటలకు ఆశించే తెగుళ్ళ నివారణ పై రైతులకు అవగాహన సదస్సును ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి డాక్టర్ సురేష్ మాట్లాడుతూ మామిడి తోటలో పూత, పిందే, కాయ, దశలో ఆశించే చీడపీడలపై వాటి నివారణకు చేపట్టే సస్యరక్షణ చర్యలు, పిచికారి మందులు, నీటి తడులు ఎరువుల యాజమాన్యం, చేపట్టి సస్యరక్షణ చర్యలు వివరాలను రైతులకు వివరించారు. మామిడి రైతులు ఎన్ని ఎకరాలు మామిడి తోటలు సాగు చేశారు వాటి పూర్తి వివరాలను ఆయా గ్రామాలలోని ఏఈఓ లకు ఇచ్చి నమోదు చేసుకోవాలని భవిష్యత్తులో ప్రభుత్వం మామిడి తోటలు సాగు చేస్తున్న రైతులకు వివిధ రకాల సబ్సిడీలు వర్తిస్తాయి అని నమోదు చేయని రైతులకు వర్తించవని తప్పనిసరిగా రైతులందరూ నమోదు చేసుకోవాలని కోరారు మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మామిడి కాయల కొనుగోలు కేంద్రాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు, అదేవిధంగా కొల్లాపూర్ లో మామిడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరయ్యాయని మామిడి రైతులు ఈ ప్రాంతంలోనే అమ్ముకోవడానికి మార్కెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి సర్పంచ్ నరసింహారెడ్డి, కల్వరాల సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, వల్లభాపురం సర్పంచ్ రవీందర్ రెడ్డి మండల ఉద్యాన శాఖ అధికారి కృష్ణ, ఏపీఎం రాజశేఖర్ రెడ్డి వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

వనపర్తి వ్యవసాయ మార్కెట్లో మౌలిక వసతులు కల్పించాలి : సిపిఎం

వనపర్తి : జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో రైతులు కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ను సిపిఎం ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్లో రైతులకు మంచినీటి వసతి లేదన్నారు. రైతులకు విశ్రాంతి భవనము లేదన్నారు. రైతులకు ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయలేదన్నారు. రైతులు మార్కెట్ కు తెచ్చిన ధాన్యం రేట్ల పట్టికను రోజువారీగా రాయాలన్నారు. కానీ రేట్ల పట్టికను రాయించడం లేదన్నారు.వేరుశనగ పంటకు ఆ శాస్త్రీయ పద్ధతిలో రేట్లు నిర్ణయిస్తున్నా రన్నారు. శాస్త్రీయ పద్ధతిలో వేసిన విత్తనాలను వలసి తూకం వేసి తేమశాతం మిషన్ ద్వారా గుర్తించి రేట్లు నిర్ణయించాలన్నారు. కానీ ట్రేడర్స్ జీరో వ్యాపారం చేస్తూ రేట్లు టెండర్ రహస్యంగా వేస్తున్నారన్నారు.

మార్కెట్ కార్యదర్శి, ట్రేడర్స్ కుమ్మక్కై రేట్లు నిర్వహిస్తున్నారన్నారు. రేట్లు నిర్వహించిన తర్వాత రైతులకు మైకు ద్వారా చెప్పాలని, కానీ చెప్పటం లేదన్నారు. రైతుల సమస్యలు, మార్కెట్ సమస్యలు పరిష్కారం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ కు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. జబ్బార్, పరమేశ్వర చారి కలిసి మెమొరాండం అందజేసినట్టు తెలిపారు. సమస్యలను పరిష్కారం చేస్తా రని మార్కెట్ కమిటీ చైర్మన్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. నెల రోజుల్లో పరిష్కారం కాకుంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని వారు తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

కొత్తకోట : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యవంతమైన భోజనం ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేసిని ఏజెన్సీదారులకు సూచించారు. గురువారం కొత్తకోటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. వండిన భోజనాన్ని పరిశీలించారు. భోజనం మెత్తగా ఉండడంతో అక్కడే ఉన్న ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ ను అడిగారు. అందుకు ఆయన బదులిస్తూ రేషన్ బియ్యం సరిగ్గా రావడం లేదని ఒక్కో సంచిలో ఒక్కో విదంగా బియ్యం ఉంటున్నాయని అందుకే వండిన అన్నం ఈ విదంగా అవుతుందని బదులు పలికారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ బియ్యం ఏవైనా వంట చేసేవారు జాగ్రత్తగా వండితే అన్నం బాగుంటుందని అన్నారు. గిన్నె నిండ బియ్యం పోసి వండితే ఎంత మంచి బియ్యం అయిన అన్నం మంచిగ కాదని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఖజమైనోద్దీన్, సంధ్య, కో ఆప్షన్ సభ్యురాలు సుజాత, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

అసైన్డ్ భూములకు సంపూర్ణ హక్కులు కల్పించాలని వినతి

వనపర్తి రూరల్ : అసైన్డ్ భూములు కలిగిన రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని గురువారంనాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తహసీల్దార్ నాగరాజుకు విడుపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఈరపోగు శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు జిటి శ్యామ్ గంధం వెంకటయ్య గంధం దానయ్య గంధం రాములు ద్యారపోగు నారాయణ తదితరులు పాల్గొన్నారు

సమయానికి బస్సులు లేక విద్యార్థులు అవస్థలు

అమరచింత: విద్యార్థులు కాలేజీకి వెళ్లే ఉదయం సమయానికి బస్సులు లేక అవస్థలు పడుతున్నారని డిపో మేనేజర్లు అధికారులు స్పందించి తక్షణమే బస్సులు వెయ్యాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణపేట బస్సును ఆపి ధర్నా చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ, మండల అధ్యక్షులు అక్బర్ అన్నారు. గురువారం అమరచింత మండల కేంద్రంలోని ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మరికల్ నుంచి నర్వ ఆత్మకూరు వరకు విద్యార్థులు స్కూలుకు కాలేజీలకు వెళ్లే ఉదయం సమయం లో వనపర్తి డిపోకు చెందిన మేనేజర్లు బస్సు లను వెయ్యాలని విద్యార్థులకు సహకరించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, అశోక్, భాస్కర్, మహేష్ ,అర్చన వీరితో పాటు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

రైతులకు తక్షణమే లక్ష వరకు రుణమాఫీ చేయాలి

వనపర్తి : రైతులకు తక్షణమే లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయాలని రైతు సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ముమ్మడి పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర ఆచారి ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతులు బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు వడ్డీలు పెరుగుతూ రైతులకు పెట్టుబడులకు బ్యాంకు వారు అప్పులు ఇవ్వక ప్రైవేట్ వ్యక్తులతో అధి వడ్డీలకు తీసుకొచ్చి అప్పుల పాలయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు అయినా నేటి వరకు అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఒక్క రైతుకు సంవత్సరంలోపలే సమాచారం ఇవ్వాలన్నారు.

కొత్తకోట మున్సిపాలిటీకి అవార్డు

నవతెలంగాణ-కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీకి ఇటీవల స్వచ్ఛ సర్వేక్షన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి జాతీయస్థాయి మూడవ ర్యాంకు అవార్డు రాగా.. రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ చేతుల మీదుగా గురువారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీకి అవసరమైన నిధులు అందజేస్తూ.. కొత్తకోటను ఫాస్ట్ మూవర్ సిటీగా మార్చడానికి సహకరిస్తున్న దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డికి అందుకు కృషి చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ కు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొత్తకోటకు వచ్చిన జాతీయస్థాయి మూడవ ర్యాంక్ అవార్డు అందించిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు ప్యాడులు పెన్నుల పంపిణీ

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట పట్టణంలో గత సంవత్సరం 27 మందితో ప్రారంభించబడిన సన్ రైజర్స్ వాకింగ్ క్లబ్ ఒక సంవత్సరం కాలం పూర్తి అయిన సందర్భంగా గురువారం సన్ రైజర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సన్రైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ పిజె బాబు, మండల విద్యాధికారి కృష్ణయ్యలు హాజరై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంజులత,ప్రవీణ్ కుమార్,అసోసియేషన్ సభ్యులు అడ్వకేట్ రాములు యాదవ్, పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు సూర చంద్రశేఖర్, నరేంద్ర సాగర్, సాయిల్ యాదవ్, నరేష్ కుమార్, పెంటన్న యాదవ్, పి శ్రీనివాసులు, వినోద్ సాగర్, రాచాలా తిరుపతయ్య సంతోష్ కుమార్, ఫోటో స్టూడియో రాజు, ఆటో రాములు యాదవ్ , రంజిత్ రెడ్డి, ఆప్టికల్ మురళి, గుంత రమణ, గుంత కిరణ్, చిన్ని శంకర్, నాగరాజు, కదిర శీను తదితరులు పాల్గొన్నారు.

అమరచింత లో ఎమ్మెల్యే పర్యటన

అమరచింత : అమరచింత పరిధిలోని నాగల్ కడుమూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ, ప్రారంభోత్సవాలలో పర్యటించనున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారని ఆయన అన్నారు. కార్యక్రమాన్నికి మున్సిపల్ అధికారులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఓటరు జాబితా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం

వనపర్తి : ఓటర్ జాబితాను సిద్ధంచేసి జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్ లలో అందుబాటులో ఉంచడం జరిగిందని రాజస్వ మండలాధికారి పద్మావతి సూచించారు. గురువారం వనపర్తి ఆర్డిఓ కార్యాలయ సమావేశ



మందిరంలో వనపర్తి నియోజకవర్గ ఓటర్ల జాబితాపై గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని (290) పోలింగ్ బూత్ లలో ఓటర్ జాబితా అందుబాటులో ఉంచారు. 01.04.2023 నాటికి 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితాను ఆమె పరిశీలించారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆమె అందజేశారు.కార్యక్రమంలో ఎమ్మార్వో రాజేందర్ గౌడ్, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మామిడి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై అవగాహన

వీపనగండ్ల.: మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర గురువారం రోజు మామిడికాయల కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై గ్రామంలోని రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏపీఎం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మామిడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగానే మామిడి రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిసి మల్లయ్య పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ- పెబ్బేరు

దేశానికి దిక్సూచి బిఆర్ఎస్ పార్టీ అని కెసిఆర్ నాయకత్వం ఆలోచనలే దేశాన్ని రక్షిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి హైదరాబాదులోని మంత్రుల



సముదాయంలో పెబ్బేరు పురపాలక బిజెపి పార్టీ ఐదవ వార్డు కౌన్సిలర్ తో సహా 200 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఎదుల కరుణ శ్రీ సాయి వైస్ చైర్మన్ కర్రెస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ బిచ్చారెడ్డి, ఎంపీటీసీ సునిత రాధాకృష్ణ కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, పద్మ వేణు, సుమతి ఎల్లయ్య, రామకృష్ణ, మజీద్, పట్టణ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అక్కల జ్యోతి, సంతోష్ వనపర్తి మండల యూత్ కార్యదర్శి గుజ్జుల గణేష్ ఉన్నారు.

సేవా కార్యక్రమాలు యువత ముందు ఉండాలి

నవతెలంగాణ- ఆత్మకూరు.

దేశాయి ప్రకాశ్ రెడ్డి సేవా సమితి ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో వనపర్తి పట్టణం లో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని నిర్వాకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని చౌడేశ్వరి ట్రస్ట్ వృద్ధాశ్రయం అనాధరాశ్రయమాలలో నివాసముంటున్న వారికి అండగా మానవత హృదయంతో వారికి కావలసిన నిత్యవసర కిరాణా సామాగ్రి మరియు చలికాలం చలి తీవ్రతకు ఎక్కువ ఉన్నందున వారికి దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కుదుబ్ ద్దీన్, దేశ ప్రకాష్ రెడ్డి సేవాసమితి సభ్యులు రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ సయ్యద్ కలం పాష , సర్దార్ బేగ్, యాదగిరి ,రెడ్ క్రాస్ రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ జీ. రమణ, రెడ్ క్రాస్ జిల్లా అవేర్నెస్ సభ్యులు అరవింద్, చిన్న పద్మ ,వృద్ధాశ్రమ నిర్వాహకులు రాము తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలను పరిశీలన

నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటి కేంద్రంలోని పాత జూనియర్ కళాశాల ఆవరణలో తెరాస పట్టణ మహిళా అధ్యక్షురాలు భీమా ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలను మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ లు పరిశీలించారు. దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు..రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని పాత జూనియర్ కళాశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గులను వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బీసం జయమ్మ,మున్సిపల్ కౌన్సిలర్లు పద్మ అయ్యన్న, చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి,ఖాజ మైనొద్దీన్,కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్,సుజాత అద్వాని శ్రీను, మాజీ సిడిసి చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి,ఐటిఐ కార్యదర్శి ఎండి మజీద్ తదితరులు పాల్గొనీ ముగ్గుల పోటీలను పరిశీలించారు.



బెల్లం పట్టివేత.. యువకుల బైండోవర్



నవ తెలంగాణ- వెల్దండ

మండలంలోని సిలోనిబావి తండా సమీపంలో పక్క సమాచారం మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి 1100 కేజీల బెల్లం, 120 కేజీల పట్టిక పట్టివేశారు. ఎక్సైజ్ పోలీస్ చెప్పిన వివరాల ప్రకారం.. మండలంలోని సిలోనిబావి తండాకు చెందిన రాత్లవత్ మున్య, ఊరుకొండ మండలంలోని రా చాలపల్లితండాకు బందోత్ సందీప్, నాగార్జునసాగర్ నడిగడ్డకు చెందిన పోలే పల్లి శివలు టాటాఎస్ ఆటో, మారుతి 800 వాహనాలలో బెల్లం పట్టిక తరలి స్తున్నట్లు పక్కా సమాచారం మేరకు దాడులు చేయగా ఆ వాహనాలలో 900 కేజీల నల్లబెల్లం, 200 కేజీల తెల్లబెల్లం, 120 కేజీ పట్టిక పట్టుబడినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. వీరితోపాటు రాచుర్తండాకు చెందిన పాత్లవత్ సోమ్లాను గురువారం స్థానిక తాసిల్దార్ చంద్రశేఖర్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ దాడులలో కల్వకుర్తి ఇన్స్పెక్టర్ శ్రీకర్, ఎస్ఐలు వెంక టేష్, దిలీప్‌రెడ్డి, సిబ్బంది మహేష్, సూరజ్, రాఘవేందర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవ తెలంగాణ

• 2023 క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన నాయకులు



నవ తెలంగాణ డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

కల్వకుర్తి టౌన్: ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకురావడమే కాకుండా నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ అని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీకసిరెడ్డి నారాయణరెడ్డి 2023క్యాలెండర్‌తోపాటు డైరీని ఆవిష్కరించారు. అంతకుముందు టీఆర్ఎస్ నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ తదితరులు పలచోట్ల నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవతెలంగాణ దినపత్రిక ప్రతినిత్యం ప్రజా సమస్యలన పాలకుల దృష్టికి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన సామాగ్రితో విద్యార్థులకు బోధన మేలు

• జిల్లా విద్యాధికారి గోవిందరాజులు • విజయవంతమైన తొలిమెట్టు ప్రదర్శన మేళా



తెలకపలి: మాట్లాడుతున్న డీఈవో గోవిందరాజులు

నవతెలంగాణ-తెలకపల్లి

ఉపాధ్యాయులు బోధన అభ్యసన సామాగ్రిని ఉపయోగించి బోధించడంతో విద్యార్థులకు బోధనతోపాటు సులభతరంగా అర్థమవుతుందని జిల్లా విద్యాధి కారి గోవిందరాజులు అన్నారు. గురువారం మండలపరిధిలోని గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి తొలిమెట్టుబోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీఈవో గోవిందరాజులు, ఎంపీపీ కొమ్ము మధు, జెడ్పీటీసీ సుమిత్రలు పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వపాఠశాలల ఉపాధ్యాయులు ప్రదర్శించిన బోధన అభ్యసన సామాగ్రిని స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అభ్యసన సామాగ్రి తయారీలో ప్రతి పాఠశాల నుండి తక్కువ ఖర్చుతో విద్యార్థులకు ఎక్కువ లాభాలు చేకూరేలా తయారు చేయడం హర్షించదగిన విషయమన్నారు. ఉపాధ్యాయులు బోధన అభ్యసన సామాగ్రిని ఉపయోగించి విద్యార్థులకు బోధించడం ద్వారా విద్యార్థులు సులువుగా నేర్చుకుంటారన్నారు. విద్యార్థులను ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులపైనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు, మండల విద్యాధికారి చంద్రుడు నాయక్, జెడ్పీటీసీ సుమిత్ర, ఎంపీటీసీ లక్ష్మమ్మ మండల రైతుబంధు అధ్యక్షుడు మాధవరెడ్డి, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ రెడ్డపాకుల కృష్ణయ్య సిఎల్ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ రాజమహేందర్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రావు, బాలస్వామి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, వివిధపాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు తొలిమెట్టు ఎంతో ఉపయోగకరంగా ఉందని రాష్ట్ర తొలి మెట్టు నోడల్ అధికారి సువర్ణ వినాయక్ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని నేషనల్ హైస్కూలులో ఏర్పాటు చేసిన మండల స్థాయి తొలిమెట్టు బోధన అభ్యాసన మేళాకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అభ్యాసన బోధనా సామగ్రి మేళాను మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రాథమిక స్థాయి విద్యార్థులకు బోధనోపకరణాలు ఉపయోగించి బోధించడం ద్వారా విద్యార్థులు, విషయాన్ని త్వరగా అవగాహన చేసుకోవడమే కాకుండ, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను పెంపొందించ వచ్చునని తెలిపారు. స్థానికం గా ఉచితంగా దొరికే వస్తువులను ఉపయోగించి, టీఎల్ఎం తయారుచేసి తరగతి గదిలో విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. బోధనాసామగ్రి బహుళ తర గతికి ఉపయోగపడే విధంగా ఉండేలా చూడాలని తెలిపారు. మండలంలోని 48 పాఠశాలలకు చెందిన 150 ఉపాధ్యాయులు తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులకు సంబంధించి ఉపాధ్యాయులు తయారు చేసిన టీఎల్ఎంల ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, మున్సిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ సైతం మాట్లాడారు. ఎంపీడీవో కోటేశ్వర్‌రావు, నోడల్ ఆఫీసర్ కూర్మయ్య, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర శెట్టి, సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఎస్‌జీఎఫ్ ప్రసాద్ గౌడ్, ఊపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలి మెట్టు కార్యక్రమంలో విద్యార్థులకు కనీస సామర్థ్యాలను పెంపొందించే దిశగా గురువారం మండలంలో నిర్వహించిన మండలస్థాయి ఉపాధ్యాయులకు టీఎల్ఎం మేళాలో కొండూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు సైన్స్‌లో ప్రథమ బహుమతి, గణితంలో ద్వితీయ బహుమతి సాధించనట్లు యూటీఫ్ మండల అధ్యక్షుడు పాఠశాల హెచ్ఎం రమేష్‌నాయక్ తెలిపారు. ఈ మేరకు ఎంఈవో చంద్రుడు, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ చేతులమీదు బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్జున్‌గౌడ్, జటప్రోల్‌కోట స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కందనూలులో..



పెంట్లవెల్లిలో..

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం



నవతెలంగాణ - తిమ్మాజీపేట

ఏఐటీయూసీ రాష్ట్ర మూడవ మహాసభ యాదగిరిగుట్టలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహించగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నికైన ఎస్ బాలరాజు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాం హమాలీ యూనియన్ నాయకులు హైదరాబాదులోని హిమాయత్‌నగర్‌లో ఉన్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఎస్ బాలరాజుకు బోకే అందించి పూలమాలలు శాల్వాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ నాయకులు దానం దేవయ్య నాగయ్య మధు జీవన్ శ్యామ్ శేఖర్ ఉన్నారు.

టీఎల్ఎం మేళాలో మూడు ప్రైజులు

నవ తెలంగాణ- కోడేరు

మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మండల్ లెవెల్ టీఎల్ఎం మేళాలో మండల కేంద్రానికి చెందిన హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు మూడు ప్రైజ్‌లు దక్కినట్లు ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయుడు స్వామి తెలిపారు. మొదటి ప్రైజ్‌లు తెలుగు, ఈవీఎస్‌లకు, మరియు రెండో ప్రైజు గణిత సబ్జెక్టుకు వచ్చినట్లు వారు తెలిపారు.

సాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - తెలకపల్లి

మండల పరిధిలోని పెద్దూరు, గట్టు నెల్లికుదురు గ్రామాల్లో సాగునీరు సమస్య ఏర్పడడంతో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన వారు ఆ సమస్యను గురువారం సాయంత్రం పరిష్కరించినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్ రెడ్డి తెలిపారు. సాగునీటి సమస్యను మరియు పూడికి తీత పనులను చేపట్టి సాగునీటి సమస్యలను పరిష్కరించినందుకు ఈ సందర్భంగా గ్రామాల సర్పంచులు రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీకొమ్ముమధు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, గ్రామాల సర్పంచులు శైలజ భాస్కర్‌రెడ్డి, సుగుణ బాబుగౌడ్, వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణయ్య పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: సీఐటీయూ

నవతెలంగాణ -కల్వకుర్తి

రాష్ట్రంలో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరయ్య అన్నారు. పబ్లిక్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మికుల సంఘర్షణ యాత్ర గురువారం కల్వకుర్తి పట్టణా నికి చేరుకుంది. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వీరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ సమీపంలో జరిగిన సమావేశంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడా రు.. రవాణారంగ కార్మికులకు నష్టదాయకంగా మారిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని ప్రభుత్వం సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ సంస్థను పరిరక్షించి ఆర్టీసీ కార్మిక ఉద్యమాలపై కాంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, రాష్ట్ర సహాయ కార్యదర్శి రమేష్, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, సీఐటీ యూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ఎస్‌డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్షపతిగౌడ్, నాయకులు మహేష్‌గౌడ్, జంగయ్య, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు నయీమ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, సీపీఎం సీనియర్ నాయ కులు ఏపీ మల్లయ్య, పరిపూర్ణం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కందనూలు

దేశవ్యాప్తంగా రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు సాధనకు చలో ఢిల్లీ ముట్టడిస్తామని రవాణా రంగ ప్రజా సంఘర్షణ యాత్రలో ఆయన పిలుపు నిచ్చారు. పబ్లిక్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మికుల సంఘర్షణ యాత్ర గురువారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ యాత్ర బస్ డిపో దగ్గర ర్యాలీగా ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డు ట్రాన్స్ పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య అధ్యక్షతన సభనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగా దేశంలో రవాణారంగం పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, కొంపల్లి అశోక్, బిక్షపతిగౌడ్, చింతలయ్య, యూనియన్ అధ్యక్షుడు పొదిలరాజు, విజయకుమార్, కృష్ణయ్య వెంకటయ్య, బాలస్వామి, సుధాకర్, శివ తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో..

ఫిజికల్ ట్రైనర్ ఎల్లయ్య కు సన్మానం

నవతెలంగాణ -అచ్చంపేట

ఫిజికల్ ట్రైనర్ ఎల్లయ్య ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందిస్తూ... ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు ఉచితంగా ఫిసికల్ ఈవెంట్స్‌కు శిక్షణ ఇచ్చారు. శిక్షణ తీసుకున్న వారు అందరూ అధికారులు నిర్వహించిన ఈవెంట్స్‌లో అర్హత సాధించారు. ఆయన ఇచ్చిన మెళకువలతోనే ఈవెంట్స్‌లో అర్హత సాధించామని శిక్షణ తీసుకున్న అభ్యర్థులు ఎల్లయ్య దంపతులను గురువారం సన్మానించారు.

తక్షణమే నిధులు విడుదల చేయాలి

• జిల్లా నాయకులు ఎండీ సలీం ఆవాజ్

నవ తెలంగాణ -కొల్లాపూర్ రూరల్

మైనార్టీ కార్పొరేషన్‌కు రూ.1,500 కోట్లు నిధులు విడుదల చేయాలని జిల్లా నాయకులు ఎండీ సలీం ఆవాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఎనిమిదేళ్లలో తొలిసారి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మైనార్టీ కార్పొరేషన్‌కు రూ.120 కోట్లు మంజూరు చేసిందని, ఆ నిధులు మైనార్టీలకు ఏమాత్రం సరిపోనందున తక్షణమే రూ.1,500 కోట్లు విడుదల చేయాలని ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో రూ. 20 లక్షలకు పైగా ఉన్న మైనార్టీలకు కేవలం రూ.120 కోట్లు మంజూరు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో 20 లక్షలకు పైగా ఉన్న మైనార్టీ యువత ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.120 కోట్లు కేవలం 12వేల మంది యువతకు మాత్రమే సరిపోతాయని తెలిపారు. ఉద్యోగాలు లేక వ్యాపారాలు చేసుకుందామంటే ప్రభుత్వం రుణాలు అరకొర మందికే ఇస్తే మిగితా వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే మైనారిటీ కార్పొరేషన్‌కు కనీసం రూ.1500 కోట్లు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో ఆవాస్ మండల నాయకులు మహిమూద్ సమీవుల తదితరులు ఉన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్



నవతెలంగాణ -తాడూరు

విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ అన్నారు. గురువారం మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా రంగాన్ని గాలికొదిలేశాయని, ప్రైవేట్ శక్తులకు పాలక వర్గాలు కొమ్ముకాస్తున్నాయన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి పెరిగిన ధరల కనుగుణంగా పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక విద్యార్థికి కనీసం 30 రూపాయలు పెంచి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అభిలాష్, కిరణ్, బన్ని తదితరులు పాల్గొన్నారు

నిధులు మంజూరుచేసి ఆదుకోవాలి

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా రావాల్సిన నిధులపై నిర్లక్ష్యం వ్యవహరిస్తూ సర్పంచ్ హక్కులను కాలరాస్తున్నదని తక్షణమే రాష్ట్రంలోని పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు మరియు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.35 వేల కోట్ల నిధులు మంజూరు చేసి పంచాయతీలక అభివృద్ధికి ప్రభుత్వం ఆదుకోవాలని జాతీయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దన్న యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభ మల్లేష్‌గౌడ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, శీను, నేష లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదవులకు ఎల్లప్పుడు అండగా ఉంటాం

• మహేష్ యాదవ్ కుటుంబానికి ఆర్థిక సహాయం
• రాష్ట్ర కార్యదర్శి ఇడమోని మల్లేష్ యాదవ్



నవతెలంగాణ -అచ్చంపేట

యాదవ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉంటామని , యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఇడమోని మల్లేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు కుందేళ్ల శంకర్‌యాదవ్ అన్నారు. గురువారం ఉప్పునుంతల మండలంలోని జప్తి సదగోడు గ్రామానికి చెందిన కొట్టం మహేష్ అనే యువకుడు గత నెల డిసెంబర్‌లో అకాల మరణం చెందారు. ఆ కుటుంబాన్ని గురువారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. యాదవ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు భరోసా కల్పించారు. రాజకీయానికి, కుల మతాలకు అతీతంగా గ్రామానికి చెందిన ప్రజలు, ఇతర గ్రామాలకు చెందిన యాదవ సంఘము సభ్యుల తరపున కూడా జిల్లా వ్యాప్తం గా తనకున్న ఇద్దరు చిన్నపిల్లల భవిష్యత్ దృష్ట్యా రూ. 1 లక్ష 88 వేలను ఆర్థిక సహాయం చేశారు. ప్రతి యాదవ సోదరులు ఐక్యమత్యంతో కలిసిమెలిసి ఆపదలో ఉన్న వారిని మానవత్వంతో ఇలానే ఆదుకునే విధంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. వారితోపాటు యాదవ హక్కుల పోరాట సమితి ఉప్పునుంతల మండల అధ్యక్షుడు దుడ్డు శ్రీను యాదవ్, ఉపాధ్యక్షుడు జక్కుల లింగమయ్య, గౌరవ అధ్యక్షుడు బోడ శేఖర్ యాదవ్, జప్తి సదగోడు గ్రామ అధ్యక్షుడు కొట్టం యాదవ్, కొట్టం ఆంజనేయులు, దేవేందర్ ఉన్నారు.

బీఆర్ఎస్ తగిన మూల్యం చెల్లించక తప్పదు

• మాధారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

గ్రామాల సర్పంచులకు మనోవేదన కలిగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదని మాదారం సర్పంచ్ దాప నిఖిల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హరితహారం, పల్లె ప్రగతి పేరిట సర్పంచులకు నానా రకాలుగా ఇబ్బందులకు గురిచేసి బిల్లుల చెల్లించకపోవడం దారుణమని, ఇటువంటి పరిస్థితి గతంలో ఎన్నడూ కూడా లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను కాజేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణిస్తున్నామని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, శేరిబాబా, ఆదినారాయణ, సూరి గౌడ్ తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీవో



పెంట్లవెల్లి : మండలంలోని గురువారం నవ తెలంగాణ క్యాలెండర్‌ను ఎంపీడీవో రామయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాలు నిర్భయంగా రాసే పత్రిక అని వాస్తవాలు వెలుగులోకి తీసుకొచ్చి కార్మికులు, కర్షకుల పేదల పక్షాన నిలబడిందని ఉన్నది ఉన్నట్లు రాసే పత్రిక నవతెలంగాణ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమణ, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ మజాహర్, శ్రీధర్ రెడ్డి, ఉపా ధిహామీ టీఏ రవి, రంజిత్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ రామకృష్ణ ,శేఖర్ గౌడ్ , సీపీఎం నాయకులు ఎల్ల గౌడ్, విలేకరి రజిని బాబు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ నూతన మండల కమిటీకి సన్మానం

వెల్దండ: మండల వాసవీ, వనిత క్లబ్ అధ్యక్షుడిగా బాదం సక్కుబాయి ప్రధాన కార్యదర్శిగా వర్షిణిని, కో–శాధికారిగా వాణిలని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులను శాల్వాపూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ సభ్యులు పూరి సరిత, బిక్కుమాండ్ల సరిత పాల్గొన్నారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

• ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణిస్తే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శ్రీ రామాం జనేయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభమైన తాలూకా స్థాయి క్రికెట్ పోటీలను ఎమ్మెల్సీ కసిరెడ్డితోపాటు, జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో క్రీడల అభివృద్ధికి మా వంతు సాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. వచ్చిన అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని కోరారు ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, కౌన్సిలర్లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ -బిజినేపల్లి

అందరి సహాయ సహకారాలతోని గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండ్లపల్లి హరీశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గంగారం గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తన తండ్రి కీర్తిశేషులు గుండ్లపల్లి వెంకటరెడ్డి స్మారకార్థం విద్యార్థులకు క్రీడ సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా హరీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు శారీరక మానసిక ఎదుగుదలకు చదువులు ఎంత ముఖ్యమో క్రీడా కార్యకలాపాలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడం వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం బాగుంటుందన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి మరింత ప్రోత్సాహాన్ని ఇవ్వాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్, రత్న శేఖర్, రాజప్ప, యాకూబ్ అలీ, కురుమయ్య, రమాదేవి, ఇందుమతి, రామస్వామి, పూర్వ విద్యార్థులు రాజవర్ధన్ రెడ్డి, శాంతయ్య విష్ణు, బురయ్య, రాములు, ఉప్పమోని శివ, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



ఆలయ అభివృద్ధికి పదివేల విరాళం..

ఊరుకొండ: బొమ్మరాజుపల్లి గ్రామ సమీపంలోని చెన్నయ్య గుట్ట మీద ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సాయంగా గ్రామానికి చెం దిన బీజేపీ యువ నాయకుడు తాడెం చెన్నయ్య పదివేల విరాళం అందించారు. గురువారం మండల పరిధిలోని బొమ్మరాశిపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ బోయ లక్ష్మమ్మ అధ్యక్షతన గ్రామస్తులందరీ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు. మార్చి నెలలో జరగబోయే స్వామివారి ఉత్సవాలకు ముందుగా ఆలయం అభివృద్ధి చేయాలని గ్రామ పెద్దల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశానికి బీజేపీ యువ నాయకుడు తాడెం చెన్నయ్య హాజరై తన వంతు పదవేల రూపాయలను స్థానిక సర్పంచ్ బోయ లక్ష్మమ్మ గారికి అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రం సీడర్ నాట్లపై క్షేత్ర ప్రదర్శన

బల్మూరు: మండల పరిధిలోని బాణాలలో డ్రం సీడర్ పద్ధతిలో నేరుగా వరి విత్తే పద్ధతిపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ పద్ధతిలో వరి విత్తనాలను 12 గంటలు నాన బెట్టి 24 గంట లు మండే కట్టి దమ్ము చేసిన పొలంలో డ్రం సీడర్ పరికరంతో వేసుకోవచ్చు. ఈ పరికరం ద్వారా వేసినప్పుడు 20 సె.మీ దూరంలో 8 సాల్లు విత్తనాలు పడతాయి. ఈ పరికరంతో వేసినప్పుడు సన్న రకాలైతే 10 కేజీలు దొడ్డు రాకాలైతే 12 కిలోల విత్తనం ఒక ఎకరాకు సరిపోతుందని వ్యవసాయాధికారి మహేష్‌కుమార్ అన్నారు. ఆసక్తి ఉన్న రైతులు గ్రామ పంచాయతీకి ఒక రోజుకు రూ. 250లు చెల్లించి అద్దెకు తీసుకొచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహేష్ కుమార్ ఏఈవో శివ, కృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.



నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం 2023 డైరీ, క్యాలెండర్‌ను వారి కార్యాలయం రాధాకృష్ణ భవన్లో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కె రామచంద్ర రెడ్డి ప్రసంగిస్తూ ప్రతి విశ్రాంత ఉద్యోగి డైరీకొని భద్రంగా దాచుకోవడంతోపాటు వారికి అవసరమైనటువంటి ప్రభుత్వ ఉత్తర్వుల సమాచారాన్ని పొందడానికి డైరీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, వెంకట శెట్టి, లక్ష్మణస్వామి, వేణుగోపాల్, సాయి రెడ్డి శ్రీనివాసులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

తాడూర్ : మండల కేంద్రంలోని గురువారం పోలీస్‌స్టేషన్లో ఎస్సై శ్రీనివాసులును కలిసిన నవతెలంగాణ రిపోర్టర్ గడ్డం బంగారయ్య, మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిం తసత్తి కురుమయ్య, శివశంకర్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నవతెలంగాణ
గద్వాల్. నారాయణపేట
4
శుక్రవారం 6 జనవరి 2023

మేస్త్రిల సంఘం ఆర్థిక సహాయం

నవ తెలంగాణ -అచ్చంపేట

పట్టణంలోని మహేంద్ర నగర్ కాలనీకి చెందిన తాపీ మేస్త్రి సాయిలు నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందారు. గురువారం దశది నకర్మ సందర్భంగా అచ్చంపేట భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి, మనో ధైర్యం కల్పించారు. ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిశ్చంద్ర, తాలుకా అధ్యక్షుడు నిరంజన్, ప్రధాన కార్యదర్శి సూర్య నారాయణ, సహాయ కార్యదర్శి శంకర్, తిరుపతయ్య, జగదీశ్వర్ ఉన్నారు.

బ్రహ్మకుమారీస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- అలంపూర్

బ్రహ్మకుమారీస్ సంస్థ వారి 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం అలంపూర్ మున్సిఫ్ కోర్టు జడ్జి కమలాపురం కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బ్రహ్మకుమారీస్ సంస్థ వారు చేసే కార్యక్రమాలతో ఎంతోమంది జీవితాలు పరివర్తన చెందాయని, తాను గతంలో పనిచేసిన చోట బ్రహ్మకుమారీస్ వారి కార్యక్రమంలో పాల్గొనే వారమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సంస్థ అలంపూర్‌శాఖ సంచాలకురాలు రాజయోగిని టీకే. లక్ష్మి, ఉమాపతి, న్యాయవాదులు మలిపెద్ది సురేష్ కుమార్, రాజేశ్వరి, సంస్థ సభ్యులు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జడ్జి

నేడు స్కీం వర్కర్ల నిరసన



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

నేడు దేశవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో స్కీం వర్కర్ల నిరసనలో అంగన్వాడీ వర్కర్లు పాల్గొంటున్నట్లు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు జి. వెంకటరామరెడ్డి సీఐటీయూ జిల్లా కన్వీనర్ బలరాం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు, బలహీన, వర్గాలకు విద్యా, వైద్యం ఉపాధి ఆహారంతోపాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ సంక్షేమ పథకాలను ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా నిర్వహించడం లేదని ఈ స్కీంలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్కీంలకు బడ్జెట్ లకు ప్రతి సంవత్సరం కోత విధిస్తున్నారని స్కీంలో పనిచేసే ఉద్యోగా కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోకపోవడం ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని మండల కేంద్రంలో నేడు నిరసనకు హాజరై విజయవంతం చే యాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ కు వివిధ డిమాండ్లతో వినతి పత్రాన్ని సమర్పించారు.

ఊట్కూర్: స్కీం వర్కర్ల సమస్య పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు జి వెంకట్రాంరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పీహెచ్ సీలో వైద్యాధికారికివినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కీంవర్లకు బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నేడు స్కీం వర్కర్ల, ఆశావర్కర్లతో నిరాసన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్కీం వర్కర్ల న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



నవతెలంగాణ- ఉండవల్లి

గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను జిల్లా సీఈవో విజయ నాయక్ పరిశీలించారు. గురువారం మండలంలోని కలుగొట్లలో చేపడుతున్న పనులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్నభోజనం పరిశీలించి నాణ్యతగా ఉండేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ సెంటర్‌లోని పిల్లలను పౌష్టికాహారం అందించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని నర్సరీ బ్యాక్ ఫిల్లింగ్ విధానం పనులు వేగవంతంగా చేయాలని ఆదేశించారు. అనంతరం మధ్యాహ్నం వేళ మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల పనితీరు హాజరు నమోదు తదితర రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు, పీఆర్ఏఈ నరేంద్ర, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

• బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర కృష్ణయ్య

నవతెలంగాణ- కృష్ణ

మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని వెంటనే ఉపాధ్యాయుల కొరత తీర్చాలని మండల బీఎస్పీ ప్రధాన కార్యదర్శి ఎర్ర కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం సమావేశంలో మాట్లా డుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సక్రమంగా లేక విద్యార్థులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఒకవైపు ప్రభుత్వం విద్య వ్యవస్థను పటిష్టం చేస్తామంటూ ప్రకటనలు ఇస్తూనే విద్యార్థులు సంఖ్యకు సరిపోయే ఉపాధ్యాయులను నియమించకపోవడంతో విద్యార్థులకు చదువులపై సక్రమంగా అవగాహన కలగడం లేదని విమర్శించారు. మార్చి, ఏప్రిల్‌లో పబ్లిక్ పరీక్షలు ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు గందరగోళంలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా పదోతరగతి విద్యార్థులకైనా ఇంగ్లిష్ ఉపాధ్యాయులను నియమించి పాఠ్యాంశాలను పూర్తి చేసేవిధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు.

పౌష్టికాహారం సక్రమంగా అందించాలి

నవ తెలంగాణ -ఊట్కూర్

అంగన్వాడీ సెంటర్లకు ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని సక్రమంగా పిల్లలకు అందించాలని తిప్రస్‌పల్లి సర్పంచ్ సుమంగళ అన్నారు. గురువారం మండల పరిధిలోని తిప్రస్‌పల్లిలో రెండో అంగన్వాడీ సెంటర్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంలో భాగంగా గుడ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేడే కంటి వెలుగు పై సమావేశం

నవతెలంగాణ -ఉండవల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతున్న కంటివెలుగును మండలంలోని ప్రజాభినిధులు అధికారులతో శుక్రవారం ఉదయం 11గం టలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పంచాయతీరాజ్ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ఎంపీపీ అధ్యక్షతన సమావే శం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు, అధి కారులందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

బీఎస్పీ ఇన్చార్జిగా మాజీ సింగిల్ విండో చైర్మన్ నియామకం

నవతెలంగాణ -ధరూరు

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ఎంసీ కేశవరావు ఆధ్వర్యంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం మార్లబీడు సీసల వెంకట్‌రెడ్డికి గద్వాల నియోజకవర్గ ఇన్చార్జిగా నియామక పత్రం అందజేశారు. వారి ఆదేశాల మేరకు గద్వాల్ నియోజకవర్గంలో బీఎస్పీని అభివృద్ధికి తెస్తామని గద్వాల కోటపై బీఎస్పీ జెండా ఎగరేవేస్తానని మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసల వెంకట్‌రెడ్డి అన్నా రు. బీఎస్పీ ఇన్చార్జిగా నియమించడంతో బీఎస్పీ నాయకులు హర్షంవ్యక్తం చేశారు.

టీ షర్ట్స్ ఆవిష్కరణ

ధరూరు: నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం గద్వాలలో స్థానిక కార్యాలయంలో టీషర్ట్స్‌ను ఆవిష్కరించారు. ఈ టీషర్ట్స్ ధరించిన వ్య క్తులు సేవ కార్యక్రమాలు చేయడంలో పాల్గొనడానికి గుర్తింపుగా ఉండడానికి అవసరవమవుతాయని గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, మండల అధ్యక్షుడు విష్ణు, ఉపా ధ్యక్షుడు ప్రేమ్ రాజ్, అవనిశ్రీ, రంగస్వామి, చిన్న రాముడు, గుండన్న, రమేష్, కృష్ణ, గోపాల్, సర్వేష్, ఆశన్న రాముడు, రాజు పాల్గొన్నారు.



పునరావాసం పొందాలనుకునే వారు

అనుమానాలు నివృత్తి చేసుకోండి

• అవగాహన సదస్సులో కలెక్టర్ పి. ఉదయ్ కుమార్


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నవతెలంగాణ -అచ్చంపేట

అభయారణ్యం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి బయటికి రావడానికి ఒకటికి వందసార్లు ఆలోచించుకోవాలని, ఇతర ప్రాంతానికి పునరావాసం పొందాలనుకునే కుటుంబాలు ఒకటికి వందసార్లు ఆలోచించుకొని అన్ని అనుమానాలు నివృత్తి చేసుకున్నాకోవాలని, స్వచ్ఛందంగా ముందుకు రావాలని కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ సూచించారు. గురువారం మధ్యాహ్నం అమ్రాబాద్ మండలం వటవ ర్లపల్లిలో ఏర్పాటుచేసిన పునరావాస ప్యాకేజీ (స్వచ్ఛందంగా) అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఫారెస్ట్ అధికారి రోహిత్ గోపిడితో కలిసి పాల్గొన్నారు. ఈ అవగాహనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పునరవాసాలకు చట్ట ప్రకారం కల్పిస్తున్న ప్యాకేజీ, ఫారెస్ట్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు ఉన్న అనుమానాలపై కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పునరావాసచట్టం ప్రకారం ఉన్న అన్నీ సదుపాయాలు పొందటం మీ హక్కు అని.. అయితే మీకున్న అనుమానాలు ఒక పేపరుపై రాసుకొని వాటిని పునరావాసం కల్పించే అధికార కమిటీతో చర్చించి, నివృత్తి చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు దాటిన యువతకు అమ్మాయిలు అయితే పెళ్లి కాకుండా ఉండాలని అలాంటి వారికి ఒక కుటుంబంగా పరిగణించడం జరుగుతుందన్నారు. భూమి విషయంలో చట్టం ప్రకారం 2 నుంచి 5 ఎకరాల భూమి ఇవ్వడం జరుగు తుందన్నారు. రూ. 15 లక్షల రూపాయలు ప్యాకేజీలో ఇవ్వడం జరుగు తుందని, ఇందులో నుండి పునరావాస కేంద్రాలకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. పునరావాసం జరిగే క్రమంలో అనేక సమస్యలు వస్తుంటాయని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటు పోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాలోని కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ నుండి గిరిజనుల పునరావాసం ప్రారంభమైందని ఇక్కడి ప్రజలు అక్కడికి వెళ్లి పునరావాస ప్రక్రియ తీరును లాభాలను, సమస్యలను పరిశీలించి అధ్యయనం చేసి రావలసినదిగా సూచించారు. అనంతరం తిరిగి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అన్ని అనుమానాలు నివృత్తి అయ్యాకనే స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. స్వచ్ఛందంగా ముందుకు వస్తే సామాజిక ఆర్థిక సర్వే ప్రారంభమవుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డీఎఫ్‌వో రోహిత్ గోపిడి పునరావాస ప్యాకేజిపై చట్టంలో ఉన్న విషయాలను వివరించి చెప్పారు. ఇప్పటికే సార్లపల్లి, కుడిచింతల్ బావి కుటుంబాలు పునరావాసానికి ముందుకు రావడంతో ప్రక్రియ ప్యారంభం అయ్యిందని, ఇప్పుడు వట్వర్లపల్లి గ్రామస్తులు సైతం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పునరావాస కమిటీ ఏర్పాటు చేసుకొని వారి ఆధ్వర్యంలో ముందుకు రావడం జరిగిందన్నారు. అందుకే నేడు జిల్లా కలెక్టర్ సైతం విచ్చేసి ఇక్కడి ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. టైగర్ ప్రాజెక్టు లో పులులు స్వేచ్ఛగా తిరుగుతూ ఇటు ఇక్కడి ప్రజలకు సరైన మౌళిక సౌకర్యాలు లేనందున వారు సైతం పునరావాస కేంద్రాలకు వెళ్లి లాభపడే విధంగా ముందు కు రావడం శుభపరిణామంగా పేర్కొన్నారు. చట్టం ప్రకారం ప్రతి కుటుంబానికి 2 నుండి 5 ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వడం జరుగుతుందని, దాంతో పాటు 15 లక్షల రూపాయలు పునరావాసానికి నిబంధనల ప్రకారం మంజూరు చేయ డం జరుగుతుందన్నారు. వీటికి అదనంగా ఎవరికైతే ఇక్కడ రెవెన్యూ భూమి ఉందో లేదా ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టా భూమి ఉందో దాని ప్రకారం ఎంత భూమి అటవీ ప్రాంతంలో జమ అవుతుందో దాని ప్రకారం అదనంగా భూమి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక్కడి పక్కా ఇళ్లకు సైతం వ్యాల్యుయేషన్ వేసి పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. కొత్తగా ఇచ్చేది మాత్రం లావుని పట్టా కాకుండా రెవెన్యూ పట్టా ఇవ్వడం జరుగుతుందన్నారు. అందువల్ల పునరావాస కమిటీ ఇందులో ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందని అందరూ స్వచ్ఛందంగా ముందుకు వస్తే సామాజిక ఆర్థిక సర్వే ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వటవర్లపల్లి గ్రామస్తులు పునరావాస ప్యాకేజి చట్టాలపై పలు అనుమానాలతో పాటు మరిన్ని సౌకర్యాలు కలెక్టర్ ముందుకు ఉంచారు. 18 సంవత్సరాలు దాటిన వారికి ఒక కుటుంబంగా గుర్తించే క్రమంలో అమ్మాయిలను సైతం పరిగణించాలని, అదేవిధంగా పునరావాస కేంద్రంలో విద్యా, వైద్యం, తాగు నీరు, విద్యుతు, దేవాలయాలు వంటి అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. భూమి 5 ఎకరాలకు తగ్గకుండా చూడాలని, అది ఖచ్చితంగా రెవెన్యూ పట్టానే ఇవ్వాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి సైతం కల్పించాలని, ఇక్కడి ప్రజలను ఏజెన్సీ ప్రాంతంగా గుర్తించి పలు వెసులుబాటు కల్పిస్తున్నందున పునరావాస కేంద్రానికి సైతం ఏజెన్సీ హైదా ఇవ్వాలని కోరారు. పునరావాస ప్రక్రియ 3 సంవత్సరాల్లో పూర్తి అయ్యేవిధంగా కాలపరిమితి పెట్టుకోవాలని అలా అయితే ఇక్కడి నుండి అందరూ స్వచ్ఛందంగా తరలి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేందర్‌రెడ్డి, స్థానిక సర్పంచు చత్రు నాయక్, ఎఫ్‌డీవోలు పునరావాస కమిటీ సభ్యులు, ఉప సర్పంచు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



నవతెలంగాణ- మరికల్

మండలంలో జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో గురువారం ఆర్‌బీఎస్ డాక్టర్. కె రామకృష్ణారెడ్డి, మెడికల్ ఆఫీసర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒకటోతరగతి నుంచి పదోతరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వారి ఎత్తు, బరువు, వారికి ఏవైనా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నాయా, అని పరీక్షించారు. సాధారణంగా పిల్లల్లో పెరుగుదల, బరువు వాటి ఆధారంగా వారి యొక్క ఆరోగ్య స్థితిని తెలుసుకొని రికార్డులో నమోదు చేసుకున్నారు. అదే విధంగా స్వల్పంగా జలుబు, దగ్గు, జ్వరం, ఉన్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీహెచ్ఎస్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఎంపీపీఎస్ ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయులు, మహమ్మద్ ఇస్మాయిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆపరేషన్ స్మైల్ బృందం దాడులలో 8 మంది బాల కార్మికులకు విముక్తి



నవతెలంగాణ -మరికల్

మండల కేంద్రంలో ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలో గురువారం ఆపరేషన్ స్మైల్- 09 బృందం దాడులు చేసి 8మంది బాలకార్మికులను పట్టుకున్నారు. వీరంతా మెకానిక్ షాప్, హోటళ్లలో, కిరాణా షాప్, వెల్డింగ్ షాపుల్లో, మెడికల్ షాపులలో బాలకార్మికులుగా పని చేయుచున్నారు. అందులో 7మంది బాలురు, ఒక బాలిక ఉన్నారు. ఆపరేషన్ స్మైల్-09 బృందం దాడులు చేసి పట్టుకొని ఆఫీస్‌లో అప్పగించినట్లు తెలిపారు. తదుపరి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు బల కార్మికులను పనిలో పెట్టుకున్న వారికి జరిమానా విధించడం, కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ తెలిపారు.

పేదల ప్లాట్ల భూములు వారికే ఇవ్వాలి

• టీడీపీ ఫైవ్ మెన్ కమిటీ

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

ఎన్నో సంవత్సరాలు పోరాటాలు, ఉద్యమాలు, బలిదా నాలు, ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాలు కేసీఆర్ పాలన టీఆర్ఎస్ ప్రభుత్వంలో బీఆర్ఎస్ కడుపు కాలిన బడుగు జీవులు బలి పశువులు అవుతున్నారని నియోజకవర్గ టీడీపీ ఫైవ్ మన్ కమిటీ సభ్యుడు వినమిత్ర యాదవ్, రాఘవరావుచౌదరి, భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రసాద్ గడప, సమన్వయ కమిటీ సభ్యులు మనోహర్ చౌదరి అన్నారు. నియోజకవర్గంలోని సర్వే నంబర్ 58, 60 లో తిరుమల ట్రేడర్స్, సింగారం, కౌరంపల్లి శివారులో, బివ్వండి కాలనీలో 2009 సంవత్సరంలో ప్లాట్ల స్కీం ద్వారా బీదవారు కాయ కష్టం చేసి రూపాయి రూపాయి పోగు చేసి ప్లాట్లు కొనుగోలు చేయగా అలాంటి ప్లాట్లను ప్రస్తుతం కలెక్టరేట్ కార్యాలయంకోసం ప్రభుత్వం బీదవారి నుండి లాక్కోవడం సరైంది కాదన్నారు. ధనిక రాష్ట్రం బంగారు తెలంగాణ అంటే ఇదేనా అని ప్రశ్నించారు తెలుగుదేశం పార్టీ హయాంలో సర్వేనెంబర్ 67 వల్లంపల్లి శివారులో మైనార్టీ కాలనీగా ఏర్పాటు చేయగా బీదవారికి కేటాయిం చిన ప్లాట్ల స్థలాన్ని మైనార్టీ కాలనీని కనుమరుగు చేయడం ముమ్మాటికి ప్రజా వ్యతిరేక విధానమే అని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం పునరాలోచించేసి బీద వారి యొక్క ప్లాట్లను వారికి తిరిగి కేటాయించాలని కోరారు. లేని ఎడల రాబోవు రోజులలో కేసీఆర్‌కు తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని హెచ్చరించారు.



శాంతి సంఘీభావ ఉద్యమాలను బలోపేతం చేద్దాం

• రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్

నవ తెలంగాణ- కందనూలు

నేడు ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు యుద్ధమాదాలు అశాంతి ఆధ్వర్యంలో వాటికి అడ్డుకట్ట వేసి ప్రపంచవ్యాప్తంగా శాంతిని నిర్మించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని అఖిలభారత సంఘీభావం సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్ అన్నారు. గురువారం జిల్లా అధ్యక్షులు ఎస్ఎండీ ఫయాజ్ ఎండీ అబ్దుల్లా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలోని పాల్గొని ప్రసంగించారు. నేడు సమాజంలో ఎటు చూసినా అశాంతి మతోన్మాదం ప్రాంతీయతత్వంతో కొట్టుకుచస్తున్నారని అన్నారు. ఈ విధానాలను సమాజం నుంచి శాంతి సంఘం నాయకులు సమాజంలోని ప్రజలందరూ ముందుకు రావాలని కెవిఎల్ కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శాంతి సంఘం రాష్ట్ర వర్గ సభ్యులు రఘుపాల్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం బాల నరసింహ గారు సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు శాంతి సంఘం నాయకులు రామ్ రెడ్డి కృష్ణాజి ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రేమ్ కుమార్ నాయకులు మదిలేటి ఈశ్వర్ ఏఐటీయూసీ నాయకులు శివకుమార్, కిరణ్ కుమార్, మహిళా సమైక్య నాయకురాలు ఆర్ ఇంద్రా, వైయస్ నాయకులు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు తారాసింగ్, ఉపాధ్యాయ సంఘం నాయకులు రోహిత్‌ఖాన్, సత్యంయాదవ్, శివ, న్యాయవాదులు ఎండీ పాషా, యూసుఫ్, మైనిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం పరిశీలన



నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని బిజ్వార్‌లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో కాళప్ప పరిశీలించారు విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నభోజనం వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే అంగన్వాడీ సెంటర్‌ను పరిశీలించి ప్రభుత్వ నియమాల ప్రకారం పౌష్టికాహారం పంపిణీ చేయాలని సూచించారు. తెలంగాణ క్రీడా ప్రాంగంలో విద్యార్థులచేత ఆటపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సావిత్రమ్మ, ఎంపీవో వేణుగోపాల్‌రెడ్డి, ఏపీవో ఎల్లయ్యతోపాటు పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

నవ తెలంగాణ -ఊట్కూర్

పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మండలంలోని ఊట్కూర్ గ్రామ శివారులో దత్తన్న దేవాలయం దగ్గర నారాయణపేటవైపు ట్రాక్టర్ వెళ్తుండగా వాటిని ఆపి పరిశీలించగా వాటిలో ఇసుకను తరలిస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ ఏలాంటి అనుమతి పత్రాలు చూపించకపోవడంతో ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కి తరలించి కేసునమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ - అయిజ

మున్సిపాలిటీలో అలంపూర్ బీఆర్ఎస్ యువజన నాయకులు ఆర్. కిషోర్ గురువారం నూతన కార్యాలయాన్ని రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలీ యాజార్, ఆనంద్, దగ్గుపాటి తిరుమల్, ప్రభాకర్, పెద్ద ఈశ్వర్, ముని ఈశ్వర్, వేణు, నవీన్, రాముడు, భాస్కర్, కార్తీక్, పురుషోత్తం, విజయ్, సంపత్, సురేష్, ఇసాక్, రాజు, హిబ్రాయిల్, శాంసన్, సిమన్, రాందాస్, బాషా, తరుణ్, ఆనంద్, ఆశీర్వాదం, భాస్కర్, ఈశ్వర్ పాల్గొన్నారు.

మడేలేశ్వర ఆలయాలనికి రూ. లక్ష విరాళం



నవ తెలంగాణ -అచ్చంపేట రూరల్

పట్టణంలో రజకులు ఆరాధ్యదైవంగా కొలిచే మడేలేశ్వర ఉత్సవాలు ప్రతి సంవత్సరం జనవరి 5న రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని రజక సంఘం నేత సుంకరి బాలరాజు తెలిపారు. పట్టణంలో గురువారం పురవీధుల్లో కోలాటాలు అడుగుల భజన చేస్తూ మాడేలేశ్వర స్వామి ఊరేగింపుతో వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి మోపతయ్య హాజరై ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం మడేలేశ్వర ఆలయానికి వెళ్లి దర్శించుకుని అక్కడ మడిలేశ్వర ఆలయ పునర్నిర్మాణానికి రూ. లక్ష విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో కాశన్న, మల్లేష్, వెంకటరమణ, సత్యనారాయణ, శ్రీను, అశోక్,రజక సంఘం నేతలు సుంకరి బాలరాజు,పర్వతాలు,సుంకరి వెంకటరమణ, యేసు, లింగం, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఈదమ్మ జాతరలో పాల్గొన్న గొంగళ్ల రంజిత్ కుమార్

నవతెలంగాణ -ధరూర్

మండలంలోని ఈడుగోనిపల్లెలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగల రంజిత్‌కుమార్ గురువారం ఈదమ్మ జాతర సందర్భంగా ఈదమ్మ అవ్వను దర్శించుకుని తదనంతరం గ్రామ నాయకులు పెద్ద బీచుపల్లి ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సంజీవులు, కర్రెన్న, గోవిందు,చిన్న బీచుపల్లి ఉరబాయి ఎర్రన్న, ఉరబాయి బుడ్డన్న, ఎల్లప్ప గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఓటరు జాబిత అందజేత

ధరూర్: ఆగస్టు నుండి షెడ్యూల్ మొదలు పెట్టి కొత్త ఓటర్లను జాబితాలో చేర్చి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు తుది జాబితాను జనవరి 1,2023 నాటికీ 18 సంవ త్సరాలు పూర్తయిన వారి ఓటర్ జాబితాను రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేసి నట్లు ఆర్డీవో రాములు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి నూతనంగా ప్రచురించిన ఓటరు జాబితాను పార్టీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ జిల్లాలోని గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలలో 2018లో 4,43,938 మంది ఓటర్లు ఉండగా, జనవరి 1, 2023 నాటికి జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,57, 101 ఉన్నారని, వారిలో గద్వాల నియోజకవర్గంలో 2,34,633, ఓటర్లు, అలంపూర్ నియోజకవర్గంలో 2,27,428 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో గద్వాల నియోజకవర్గంలో పురుషులు 1,16,167, మహిళలు 1,18,447, మంది, 9మంది ట్రాన్స్ జెండర్లు, అలంపూర్ నియోజకవర్గంలో పురుషులు 1,11024, మహిళలు 1,11,439 మంది ఓటర్లు ఉన్నారని ఆర్డీవో తెలిపారు. జిల్లాలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు శాతం ఎక్కువగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేష్, సి సెక్షన్ సూపరింటెండెంట్ వరలక్ష్మి, బీజేపీ తరుణ్ కుమార్, టీఆర్ ఎస్ మహబూబ్, కాంగ్రెస్ షేక్ జమాల్, టీడీపీ కేశవులు,? కేశవ రావు, సత్యనారాయణ రెడ్డి, ధరణి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడు ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా పోల్కంపల్లి నాగయ్య

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

జిల్లా కేంద్రంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిధులుగా గురువారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాడం బాలరాజ్ పాల్గొన్నారు. మూసాపేట్ మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన పోల్కంపల్లి నాగయ్యను జిల్లా కమిటీ నుండి మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా నియమించారు. వీరు అంబేద్కర్ ఆశయాల కోసం కష్టపడి పనిచేయాలని, దళితుల ఐక్యత గురించి గురించి పనిచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి మిట్టమిది బాలరాజ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కానుగడ్డ యాదయ్య, వైస్ ప్రెసిడెంట్ బ్యాగారి, శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి గోకం చెన్నయ్య, డబ్బ రాములు మాల పాల్గొన్నారు.

